ChimataMusic.com

# మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు

**చిత్రం: ప్రేమ సంకెళ్ళు (1982)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

ఆహ్.. ఓహో.. ఓహో..

మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు

కన్ను తెరిచి చూసేలోగా.. నిన్నలలో నిలిచావు॥

నిన్నలలో నిలిచావు॥

మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు

కన్ను తెరిచి చూసేలోగా.. నిన్నలలో నిలిచావు॥

నిన్నలలో నిలిచావు॥

**చరణం 1:**

మల్లెల కన్నీరు చూడు.. మంచులా కురిసిందీ..

లేత ఎండ నీడలలో.. నీ నవ్వే కనిపించింది॥

వేసారిన బాటలలో.. వేసవి నిట్టూర్పులలో..

వేసారిన బాటలలో.. వేసవి నిట్టూర్పులలో..
దోసిట నా ఆశలన్నీ.. దోచి వెళ్ళిపోయావు!!

మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు
కన్ను తెరిచి చూసేలోగా.. నిన్నలలో నిలిచావు!!
నిన్నలలో నిలిచావు!!

**చరణం 2:**

ప్రాణాలన్నీ నీకై.. చలి వేణువైనాయి..
ఊపిరి ఉయ్యాలూగే.. ఎదే మూగ సన్నాయీ..
ప్రాణాలన్ని నీకై.. చలి వేణువైనాయి..
ఊపిరి ఉయ్యాలూగే.. ఎదే మూగ సన్నాయీ..

పసుపైనా కానీవా.. పదాలంటుకోనీవా??
పాదాలకు పారాణై.. పరవశించిపోనీవా??
పలకరించి పోలేవా??

మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు
కన్ను తెరిచి చూసేలోగా.. నిన్నలలో నిలిచావు!!
నిన్నలలో నిలిచావు!!

**చరణం 3:**

వేకువంటి చీకటి మీద..చందమామ జారిందీ..
నీవులేని వేదనలోనే.. నిశిరాతిరి నిట్టూర్చింది..

తెల్లారని రాతిరిలా.. వేకువలో వెన్నెలలా..
తెల్లారని రాతిరిలా.. వేకువలో వెన్నెలలా!!

జ్ఞాపకాల వెల్లువలోనే.. కరిగి తిరిగిపోతున్నాను!!

మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు
కన్ను తెరిచి చూసేలోగా.. నిన్నలలో నిలిచావు!!
నిన్నలలో నిలిచావు!!

మెరుపులా మెరిసావు.. వలపులా కలిసావు
కన్ను తెరిచి చూసేలోగా.. నిన్నలలో నిలిచావు!!
నిన్నలలో నిలిచావు!!